

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 16-10-2024 | సంపుటి - 21 | సంచిక -181 | రూ : 4 | పేజీలు: 8




## భద్రాద్రి రామయ్యకు యూట్యూబ్ ఛానల్

- 'శ్రీభద్రాద్రి దివ్యక్షేత్రం' పేరుతో ఏర్పాటు
- భద్రాద్రి ఆలయం

2లో

# విద్యా విషయాల్లో నిపుణుల అభిప్రాయాలే

- వాటిని కోర్టులు విచక్షణాధికారం ద్వారా పునఃస్థాపించలేవు
- నిపుణుల కమిటీ ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే తుది కీ
- అభ్యర్థులు నేరుగా జవాబిచ్చేలా ప్రశ్నలను కోరుకోకూడదు
- గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు చేయాలన్న పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు
- మెయిన్స్‌కు తొలగిన అడ్డంకులు.. 21 నుంచి పరీక్షల నిర్వహణ

హైదరాబాద్, అక్టోబరు : 15 రాష్ట్రంలో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణకు అడ్డంకి తొలగింది. జూన్ 9న జరిగిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలంటూ దాఖలైన పలు పిటిషన్లను హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. దీంతో మెయిన్స్‌కు అడ్డంకులు తొలగినట్లయింది. ఈ నెల 21 నుంచి పరీక్షలను టీజీపీఎస్సీ యథావిధిగా నిర్వహించనుంది. కాగా, విచారణ సందర్భంగా.. విద్యా సంబంధిత విషయాల్లో నిపుణుల అభిప్రాయాలే కీలకంగా ఉంటాయని, వాటిని కోర్టులు తమ విచక్షణాధికారం ద్వారా పునఃస్థాపించలేవని స్పష్టం చేసింది. జోక్యం చేసుకోవడానికి అవకాశం ఉండదని తేల్చి చెప్పింది.

తరువాయి 2లో




# చెన్నైలో 300 ప్రాంతాలు జలమయం

- నగరవ్యాప్తంగా రెండ్రోజులుగా కుండపోత వర్షా లు
- చెన్నైలోని ఓ వీధిలో వరద నీటిలో స్థానికుల అవస్థలు



చెన్నై: చెన్నై నగరం, పరిసర ప్రాంతాల్లో రెండ్రోజులుగా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళ వారం అతిభారీ వర్షాలు

తరువాయి 2లో



## వరదల్లో భద్రత కోసం 'యాప్'

- వర్షా లు, విపత్తులపై ఎప్పటికప్పుడు సంకేతాలు ఐఎండీతో కలిసి తమిళనాడు వినూత్న ప్రయోగం
- చెన్నైలో వరదముప్పు ప్రాంతాల్ని గుర్తించేలా యాప్‌లో హెచ్చరికలు

చెన్నై: తరచూ తుపాన్లు, వాయుగుండాల వంటి విపత్తులను ఎదుర్కొనే చెన్నై, తమిళనాడులోని ఇతర జిల్లాల్లోని ప్రజల్ని

తరువాయి 2లో

# డిజిటల్ టెక్నాలజీలపై జర జాగ్రత్త

- అంతర్జాతీయ కట్టుబాట్లే మేలు
- 'ఏఐ'కి నైతిక ప్రమాణాలు ఉండాలి
- సమిష్టి కృషితోనే సైబర్ నేరాలకు చెక్



న్యూఢిల్లీ: డిజిటల్ టెక్నాలజీల వినియోగానికి సంబంధించి అంతర్జాతీయ కట్టుబాట్లు ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రారంభమైన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ), ఐటీయూ డబ్ల్యూటీఎస్ఏ, 2024 సదస్సులో ప్రసంగిస్తూ ఆయన ఈ సూచన చేశారు. 'డిజిటల్ టెక్నాలజీలు, యాప్స్‌కు ఎలాంటి భౌతిక

తరువాయి 2లో


## సైబర్ సెక్యూరిటీ నిపుణులకు

# అమిత గిరాకీ

- కంపెనీలే అన్వేషిస్తున్నాయ్

హైదరాబాద్: ఐటీ రంగంలో కొంతకాలంగా అవకాశాల కొరత ఐటీ నిపుణులను ఇబ్బంది పెడుతోంది. కానీ సైబర్ సెక్యూరిటీ విభాగం దీనికి మినహాయింపుగా కనిపిస్తోంది. సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలున్న వారు ఎవరూ ఖాళీగా ఉండాల్సిన అవసరం లేనంతగా, ఈ విభాగంలో ఉద్యోగాలు లభిస్తున్నాయి. వాస్తవానికి ఐటీ కంపెనీలే సైబర్ సెక్యూరిటీలో సమర్థుల కోసం అన్వేషిస్తున్నాయి. మానవ వనరుల సేవల సంస్థ ఇండీడ్, తాజా నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. గత ఏడాది కాలంలో సైబర్ సెక్యూరిటీ ఉద్యోగాల సంఖ్య 14%

తరువాయి 2లో



# మోగిన ఎన్నికల నగారా

- మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్
- జార్ఖండ్‌లో నవంబర్ 13, 20న రెండు విడతల్లో పోలింగ్
- రెండు లోక్‌సభ సహా 48 అసెంబ్లీ స్థానాలకూ ఉప ఎన్నికలు
- ఎన్నికల షెడ్యూళ్లను ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్, హరియాణా ఎన్నికల కోలాహలం ముగిసిన కొద్దిరోజులకే మరో రెండు రాష్ట్రాల్లో మళ్లీ ఎన్నికల హడావిడి మొదలుకానుంది. మహారాష్ట్ర, జార్ఖండ్ శాసనసభ ఎన్నికల షెడ్యూల్ను ప్రకటించి కేంద్ర ఎన్నికల సంఘం మళ్లీ ఎన్నికల వేడిని పెంచింది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కమిషనర్లు జ్ఞానేశ్కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధూలు మీడియా సమావేశంలో రెండు రాష్ట్రాల ఎన్నికలతోపాటు వయనాడ్, నాందేడ్ లోక్సభ స్థానాలు, 15 రాష్ట్రాల్లోని 48 అసెంబ్లీ

తరువాయి 2లో





## ఏపీకి వెళ్లాల్సిందే..

# ఐఏఎస్లకు తేల్చి చెప్పిన క్యాట్

- వరదలతో ఇబ్బంది పడ్తున్న ప్రజలకు సేవ చేయాలని లేదా? అని నిలదీత
- వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్ రోస్కు దక్కని ఊరట
- డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరణ
- నేడు హైకోర్టులో లంచ్మోషన్ పిటిషన్దాఖలు చేయనున్న ఐఏఎస్లు

2లో

# టీచర్ల కౌన్సెలింగ్లో గందరగోళం



- అధికారుల తప్పిదంతో అభ్యర్థులకు నష్టం
- 12వ ర్యాంకు సాధించినా లిస్టో కనపించని ఓ అభ్యర్థి పేరు
- అభ్యర్థుల కోరుకున్న పోస్ట్ కేటాయించని వైనం
- ఎంపికలో అక్రమాలు జరిగాయంటూ ఉపాధ్యాయ సంఘాల ఆందోళన

2లో

# వరదల్లో భద్రత కోసం 'యాప్'

(మొదటిపేజీ తరువాయి)

కాపాడేందుకు, వారికివారు రక్షణ పొందేందుకు తమిళనాడు ప్రభుత్వం ప్రత్యేకం ఏర్పాట్లు చేసింది. 'టీఎన్ అలర్ట్' అనే యాప్ రూపొందించింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సహకారంతో కాలనీలవాసులను సైతం అప్రమత్తం చేస్తోంది. దీంతో డౌన్లోడ్లు బాగా పెరుగుతున్నాయి. చెన్నైలో ముంపునకు గురయ్యే ప్రాంతాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వరద ప్రభావంపై హెచ్చరికలు అందుతున్నాయి.

మొబైల్‌కు సందేశాలు..

- 24 గంటల్లో ఏ సమయంలో వర్షం ఎలా ఉంటుందనే అంచనాలు ప్రాంతాలవారీగా ఇస్తున్నారు. రానున్న 3 గంటల్లో ఉరుములు, మెరుపులు, వర్షసూచనపై నోటిఫికేషన్లు మొబైల్స్‌కు వచ్చేలా చేస్తున్నారు.
- వర్ష తీవ్రత ఏ స్థాయిలో ఉందో తెలిపేలా ఆకుపచ్చ, పసుపు, నారింజ, ఎరుపు రంగుల్లో హెచ్చరికలు ఇస్తున్నారు. ఇంకోవైపు ఆటోమేటిక్ రెయిన్‌గేజ్ స్టేషన్ల ద్వారా నమోదైన వర్షపాతం తెలుసుకునేలా చేస్తున్నారు.
- రానున్న 8, 9 రోజుల్లో వర్షపాతం పరిస్థితులపై నియోజకవర్గాలవారీగా వివరాలు అందిస్తున్నారు. ఏ రోజు ఎలా ఉండబోతుందనేది గ్రాఫిక్‌రూపకంగా యాప్‌లో పొందుపరుస్తున్నారు. జీపీఎస్ ద్వారా తామున్న ప్రాంతంతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రదేశాల గురించి తెలుసుకునే సౌకర్యం ఇందులో ఉంది. భారీ, అతిభారీ వర్షాల సమయంలో చుట్టుపక్కల ముంపు ప్రభావమున్న ప్రాంతాలను తెలుసుకునే వెసులుబాటును చెన్నైవాసులకు ఈ యాప్ ద్వారా కల్పించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వరద ముప్పు ఉన్న రిజర్వాయర్లను మ్యాపింగ్ చేశారు.
- వర్షం, వరద ప్రభావాలపై ఫిర్యాదులకు అవకాశం కల్పించారు. అత్యవసరంగా సహాయం కావాలనుకునేవారు అధికారులకు పంపేలా ఆప్షన్ ఇచ్చారు. ఫొటోలు జోడించి పంపొచ్చు. హెల్ప్‌లైన్ కేంద్రాల్ని యాప్‌కు అనుసంధానించారు. ఫోన్ నంబర్లు వెతుక్కోకుండా జిల్లాల వారీగా అందుబాటులో ఉంచారు. కాల్ సెంటర్‌లో ప్రజలకు మార్గనిర్దేశం చేసేందుకు 150 మంది వరకు అధికారుల్ని నియమించారు.

## డిజిటల్ టెక్నాలజీలపై జర జాగ్రత్త

(మొదటిపేజీ తరువాయి)

సరిహద్దులు లేవు. దీంతో ప్రస్తుతం ఏ ఒక్క దేశమూ ఒంటరిగా తన పౌరులను సైబర్ నేరాల నుంచి రక్షించుకునే స్థితి లేదు. ఈ నేపథ్యంలో డిజిటల్ టెక్నాలజీలతో చేయదగ్గ, చేయకూడని పనులు, వ్యవహారాలకు సంబంధించి అంతర్జాతీయ కట్టుబాట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకోసం అన్ని దేశాలు కలిసికట్టుగా పనిచేయాలి' అని ప్రధాని అన్నారు. ఏఐ వంటి డిజిటల్ టెక్నాలజీల కట్టుబాట్ల విషయంలో వివిధ దేశాల వైవిధ్యం, అవసరాలను దృష్టిలో ఉంచుకుని నైతిక ప్రమాణాలు రూపొందించుకోవాల్సిన అవసరం కూడా ఉందని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు.

**మన డేటా మన దగ్గరే ఉండాలి**

భారత వినియోగదారులకు సంబంధించిన డేటాను మన దేశంలోనే స్టోర్ చేయాలని రిలయన్స్ జియో చైర్మన్ ఆకాశ్ అంబానీ కోరారు. ఇందుకోసం కృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) టెక్నాలజీల సాయంతో డేటా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు విద్యుత్ వంటి విషయాల్లో ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. ఏఐ అన్ని రంగాల స్వరూపాలను మార్చి వేసే ఒక విప్లవాత్మక టెక్నాలజీ అని అంబానీ అన్నారు.

**రూ.1,099కే జియో కొత్త 4జీ ఫోన్లు**

ఈ సదస్సు సందర్భంగా రిలయన్స్ జియో కొత్త 4జీ ఫోన్లను ఆవిష్కరించింది. జియో భారత్ వీ3, జియో భారత్ వీ4 పేరుతో విడుదల చేసిన ఈ 4జీ ఫోన్ల ధర రూ.1,099 మాత్రమే. రూ.123 నెలవారీ రీచార్జ్‌తో ఈ ఫోన్ల ద్వారా అపరిమిత వాయిస్ కాల్స్, 14 జీబీ డేటా లభిస్తుంది.

**వొడాఫోన్ ఐడియాను గట్టెక్కిస్తాం**

వొడాఫోన్ ఐడియా కంపెనీని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కిస్తామని ఐఎంసీ సదస్సులో పాల్గొన్న ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా అన్నారు. ఇప్పుడిప్పుడే కంపెనీ ఆర్థిక కష్టాల నుంచి బయటపడి కొత్త పెట్టుబడులతో ముందుకు వెళుతోందన్నారు.

**స్పెక్ట్రం వేలమే కరెక్ట్**

కృత్రిమ ఉపగ్రహాల ద్వారా టెలికాం సేవలు అందించే కంపెనీలు కూడా స్పెక్ట్రంను వేలం ద్వారానే పొందాలని ఆకాశ్ అంబానీ, ఎయిర్‌టెల్ చీఫ్ సునీల్ మిట్టల్ స్పష్టం చేశారు. అలాగే ఈ కంపెనీల నుంచి లైసెన్స్ ఫీజు వసూలు చేయాలన్నారు. అప్పుడే అన్ని కంపెనీలకు సమాన అవకాశాలు ఏర్పడతాయని మిట్టల్ తెలిపారు. అయితే ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మాత్రం ఈ సూచనను తోసిపుచ్చారు. ట్రాయ్ సూచించిన విధంగా ఈ కంపెనీలకు స్పెక్ట్రంను ప్రత్యేక కేటాయింపుల ద్వారానే కేటాయించాలన్నారు. ఈ విషయంలో అంబానీ, మిట్టల్ సూచన అసాధారణంగా ఉందన్నారు. ఉపగ్రహాల ద్వారా మన దేశంలో టెలికాం సేవలు అందించేందుకు మస్క్ నాయకత్వంలోని 'స్టార్ లింక్' కంపెనీ కూడా దరఖాస్తు చేసింది.

## టీచర్ల కౌన్సెలింగ్లో గందరగోళం

ఆదిలాబాద్,: డీఎస్సీలో జాబ్ సాధించి ఇటీవలే నియామక పత్రాలు అందుకున్న కొత్త టీచర్లకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కౌన్సెలింగ్ గందరగోళం, ఉద్రిక్తతల మధ్య సాగింది. డీఈవో కార్యాలయంలో కౌన్సెలింగ్ ప్రక్రియ ఉంటుందని చెప్పడంతో ఎంపికైన అభ్యర్థులు ఉదయం 9 గంటలకే అక్కడికి చేరుకున్నారు. కానీ కొద్దిసేపటికే సాంకేతిక కారణాలతో వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించడంతో నిరాశతో వెనుదిరిగారు.

అయితే మళ్లీ కొద్దిసేపటికి మధ్యాహ్నం 2 గంటలకు కౌన్సెలింగ్ చేపడుతామని డీఈవో ప్రెస్ నోట్ రిలీజ్ చేయడంతో వారంతా తిరిగి కేంద్రానికి చేరుకున్నారు. కానీ ఉద్యోగం సాధించిన టీచర్ల జాబితాలో పలువురు అభ్యర్థులు పేర్లు లేకపోవడంతో సదరు బాధితులతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. 12వ ర్యాంకు సాధించిన అభ్యర్థి సాయికృష్ణ పేరు లేకపోగా.. మరికొందరు స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ రెండింటిలో ర్యాంకు సాధించగా వారికి ఇష్టమైన పోస్టింగ్ కేటాయించకపోవడంతో గందరగోళం నెలకొంది. ఆందోళనల కారణంగా మధ్యాహ్నం 2 గంటలకు కూడా కౌన్సెలింగ్మొదలు కాలేదు.

**మొత్తం 266 మందికి పోస్టింగ్**

కౌన్సెలింగ్లో మొత్తం 266 మంది కొత్త టీచర్లకు పోస్టింగ్ ఇచ్చారు. వీరిలో 72 మంది స్కూల్ అసిస్టెంట్లు ఉండగా 194 మంది ఎస్జీటీలుఉన్నారు. అభ్యర్థులు సాయికృష్ణ, శివాజీతోపాటు ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యర్థిని అండర్ టేకింగ్ తీసుకొని పోస్టింగ్ కల్పిస్తామని వెల్లడించారు. వీరు ఎంచుకున్న పాఠశాలలను అబయెన్స్లో పెట్టినట్లు అధికారులు చెప్పారు.

**ఆందోళన చేస్తున్న టీచర్ల అరెస్ట్**

విద్యాశాఖ అధికారులు కావాలనే తమకు పోస్టింగ్ ఇవ్వలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం, అక్రమాలతో అభ్యర్థులకు నష్టం జరిగిందని, వెంటనే వారికి పోస్టింగ్ ఇవ్వాలని డీఈవో ప్రణీతతో ఉపాధ్యాయ సంఘాలు, కుల సంఘాల నాయకులు, బీజేపీ నేత పాయల్ శరత్ ఆందోళన చేశారు. డీఈవో చాంబర్ లో అభ్యర్థులు, నేతల ఆందోళనతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీస్ బలగాలు మోహరించాయి. అర్హులైన అభ్యర్థులకు పోస్టింగ్ ఇచ్చిన తర్వాతే కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు.

పోస్టింగ్ కేటాయించడంలో అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అవినీతిపై అధికారులు విచారణ చేపట్టాలంటూ నినాదాలు చేశారు. దీంతో ఆందోళన చేస్తున్న టీచర్లను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. సాయంత్రం 5 గంటల తర్వాత అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి డీఈవో ఆఫీస్కు చేరుకొని ఆర్డీవో వినోద్ కుమార్, డీఈవో, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు.

## మోగిన ఎన్నికల నగారా

(మొదటిపేజీ తరువాయి)

- స్థానాల ఉపఎన్నికల షెడ్యూళ్లను విడుదలచేశారు.
- వారాంతాల్లో పోలింగ్ నిర్వహిస్తే పట్టణప్రాంత ఓటర్లు సెలవుదినంగా దుర్వినియోగం చేస్తున్నారన్న భావనతో పోలింగ్ను కేవలం బుధవారాల్లోనే రెండు రాష్ట్రాల్లో చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న, జార్ఖండ్‌లో నవంబర్ 13, 20న రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. జార్ఖండ్ తొలి విడతలో 43 స్థానాలకు, రెండో విడతలో 38 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

పశ్చిమబెంగాల్‌లోని బసిర్హాట్ ఎంపీ, ఉత్తరప్రదేశ్‌లోని మిల్కిపూర్ ఎమ్మెల్యే స్థానాల్లో ఎన్నికలపై పిటిషన్లు పెండింగ్‌లో ఉండటంతో ఈ రెండు స్థానాల్లో ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదలచేయలేదు. ప్రస్తుతం మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన పార్టీతో బీజేపీ అధికారాన్ని పంచుకున్న విషయం తెల్సిందే. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో 48 సీట్లకుగాను 31 సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్ఎన్సీపీ(ఎస్పీ) శివసేన(యూబీటీ) కూటమి నుంచి అధికార మహాయుతి కూటమికి గట్టిసవాల్ ఎదురవుతోంది. జార్ఖండ్‌లో జార్ఖండ్ ముక్తిమోర్చా(జేఎంఎం), కాంగ్రెస్ కూటమి అధికారంలో ఉండగా ఈసారి ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని బీజేపీ ఆరాటపడుతోంది.

మహారాష్ట్రలో 288, జార్ఖండ్‌లో 81

మహారాష్ట్రకు సంబంధించి మొత్తం 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 29 ఎస్సీ, 25 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలున్నాయి. రాష్ట్రంలో 9.64 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం ఓట ర్లలో 4.97 కోట్ల మంది పురుషులుకాగా 4.66 కోట్ల మంది మహిళలు ఉన్నారు. రాష్ట్రంలో 1,00,186 పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేస్తున్నారు. జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా వాటిలో 9 ఎస్సీ, 28 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలున్నాయి. రాష్ట్రంలో 2.60 కోట్ల మంది ఈసారి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 1.31 కోట్ల మంది పురుషులు, 1.29 కోట్ల మంది మహిళలు ఉన్నారు. ఎన్నికల కోసం 29,562 పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేస్తున్నారు.

### ఏపీకి వెళ్లాల్సిందే..

## ఐఏఎస్లకు తేల్చి చెప్పిన క్యాట్

హైదరాబాద్ : ఏ క్యాడర్కు కేటాయించిన ఐఏఎస్లు.. ఆ క్యాడర్లోనే పనిచేయాలని సెంట్రల్అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (క్యాట్) తేల్చిచెప్పింది. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్లు, ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ క్యాడర్ ఐఏఎస్లు తమ సొంత క్యాడర్లో బుధవారం రిపోర్ట్ చేయాల్సిందేనని స్పష్టం చేసింది. దీంతో తమను ఏపీ క్యాడర్కు వెళ్లాలంటూ ఈ నెల 9న డీవోపీటీ జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని క్యాట్ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులకు ఊరట దక్కలేదు. తెలంగాణలో పని చేస్తున్న ఏపీ క్యాడర్కు చెందిన వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్ రోస్, జి.సృజన తమ సొంత క్యాడర్కు వెళ్లాలని ఈ నెల 9న డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని వారు క్యాట్‌ను ఆశ్రయించారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. దీంతో ఒక్కో పిటిషన్‌పై క్యాట్ వేర్వేరుగా వాదనలు విన్నది. ఈ సందర్భంగా డీఓపీటీ ఇచ్చిన ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి క్యాట్ నిరాకరించింది. ప్రతివాదులైన కేంద్రం, డీవోపీటీకి నోటీసులు జారీ చేస్తూ విచారణను వచ్చేనెల 5వ తేదీకి వాయిదా వేసింది. ఐదో తేదీలోపు కౌంటర్లు దాఖలు చేయాల ని ప్రతివాదులను క్యాట్ ఆదేశించింది.

**ఇంట్లో కూర్చొని సేవ చేస్తామంటే ఎలా..**

విచారణ సమయంలో ఐఏఎస్ కౌన్సిల్ వాదనలు వినిపిస్తూ..గైడ్‌లైన్స్‌లో జూనియర్, సీనియర్ తేడా లేకుండా.. స్వాపింగ్ చేసుకునే వీలుందని పేర్కొం ది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు అడ్వకేట్ క్యాట్ దృష్టికి తీసుకెళ్లారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. దీంతో క్యాట్పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ''ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి.

## భద్రాద్రి రామయ్యకు యూట్యూబ్ ఛానల్

భద్రాచలం : భద్రాచలం రామాలయం తరపున 'భద్రాద్రి దివ్యక్షేత్రం' పేరిట యూట్యూబ్ ఛానల్‌ను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈఓ రమాదేవి మంగళవారం ప్రకటించారు.

ఇందులో భద్రాచలంలోని ఉత్సవాల విశేషాలను, పూజల సమస్త సమాచారాన్ని అప్‌లోడ్ చేయనున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామ భక్తులకు ఇక్కడి రోజువారీ క్రతువుల గురించి వివరించే వెసులుబాటు లభించింది. ఇప్పటికే ఇది ట్రయల్ రన్ పూర్తి చేసుకుంది. భద్రాచలం రాములవారికి రెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపు 1300 ఎకరాల భూమి ఉంది.

సుమారు 68 కిలోల బంగారం, 980 కిలోల వెండి ఉంది. వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో 20 నిమిషాల నిడివి ఉన్న ఏవీని తయారు చేశారు. దీన్ని త్వరలో భద్రాద్రి దివ్యక్షేత్రం యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. దీంతో పాటు ఆలయంలో నిర్వహించిన పలు ఉత్సవాల వీడియోలను సైతం ఇందులో పొందుపర్చనున్నారు.

## చెన్నైలో 300 ప్రాంతాలు జలమయం

(మొదటిపేజీ తరువాయి)

పడతాయని తొలుత ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు. పరిస్థితులు తీవ్రమై వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. చెన్నైవ్యాప్తంగా పలుచోట్ల 10 సెం.మీ. పైన వర్షపాతం నమోదైంది. రెండ్రోజుల వర్షాలతో నగరం అతలాకుతలమైంది. 300 ప్రాంతాలు నీట మునిగాయి. పలు సబ్వేల్లో 3 అడుగుల మేర నీరు చేరింది. మంగళవారం చెన్నైతో పాటు సమీప తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లోనూ అత్యంత భారీవర్షాలు కురిశాయి. ఈ జిల్లాల్లో బుధవారం కూడా రెడ్ అలర్ట్ కొనసాగనుంది.

కార్లను ఇళ్ల ముందు ఉంచితే,

వరదల్లో కొట్టుకుపోవచ్చన్న ఆందోళనతో చెన్నైవాసులు ఇలా ఫ్లైఓవర్లపై నిలిపారు. చెన్నైవేళచ్చేరి ఫ్లైఓవర్పై కార్ల వరుసలువణుకుతున్నాయి. రానున్న రెండు రోజుల్లో అల్పపీడనం మరింతబలపడి ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా వై పుగా ప్రయనిస్తుందని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో సోమ వారం నాడే.

## విద్యా విషయాల్లో నిపుణుల అభిప్రాయాలే కీలకం

(మొదటిపేజీ తరువాయి)

సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష నిర్వహించడం చెల్లదని.. ప్రిలిమ్స్లోని ఏడు ప్రశ్నలకు తుది 'కీ'లో సరైన జవాబులు ఇవ్వలేదని, వాటికి మార్కులు కలిపి మళ్లీ జాబితా ఇవ్వాలని, పలు ప్రశ్నలను తొలగించి మళ్లీ ఫలితాలు ప్రకటించేలా ఆదేశించాలని, గ్రూప్1 ప్రిలిమ్స్ను రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. 1,721 మంది అభ్యర్థుల నుంచి ఆన్లైన్ ద్వారా 6,147 అభ్యంతరాలు వచ్చాయని, వీటిపై టీజీపీఎస్సీ సబ్జెక్టుల వారీగా ప్రఖ్యాత విద్యా సంస్థలకు చెందిన ప్రొఫెసర్లతో నిపుణుల కమిటీ వేసిందని హైకోర్టు తెలిపింది. ''విషయ నిపుణుల అభిప్రాయాల ఆధారంగా 56, 59 సంఖ్య కలిగిన ప్రశ్నలను తొలగించి.. 115వ ప్రశ్నకు ఆప్షన్ను సవరించి ఫైనల్ కీని విడుదల చేసింది. పిటిషనర్లు సమర్పించిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే ఫైనల్ కీ ఇచ్చారు. అభ్యర్థులు వారు నేరుగా సమాధానం ఇచ్చేలా ప్రశ్నలు రావాలని కోరుకోకూడదు. అర్హత కలిగిన, సమర్థులైన వ్యక్తులను ఎంపిక చేయడానికి పరీక్షలు నిర్వహిస్తారు. ప్రిలిమినరీ కేవలం అర్హత పరీక్ష మాత్రమే. అది అంతిమ ఎంపిక కాదు'' అని హైకోర్టు వ్యాఖ్యానించింది. 'పూర్తిగా సాంకేతిక అంశాలను నిపుణులైన వ్యక్తులు, సంస్థలకు వదిలేయడమే ఉత్తమం. వచ్చిన అభ్యంతరాలన్నింటినీ నిపుణులు పరిశీలించిన తర్వాతే జూలై 7న ఫైనల్ కీ ఇచ్చారు. ప్రతివాదులు సమర్పించిన వివరాలు, సంబంధిత మెటీరియల్, సమాధానాలతో సంతృప్తి చెందాం. ఈ మేరకు పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నాం' అని ధర్మాసనం పేర్కొంది. పలు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల ద్వారా.. విద్యా సంబంధ విషయాల్లో నిపుణులు ఇచ్చే అభిప్రాయాల్లో కోర్టులు జోక్యం చేసుకోలేవని అర్థమవుతోందని పేర్కొంది. 'ప్రశ్నలను కోర్టులో విశ్లేషించడానికి అనుమతి అసలే ఉండదు. కేసులు పెండింగ్‌లో ఉండడం వల్లే చాలాకాలంగా నియామకాలు నిలిచిపోతున్నాయి. తాత్కాలికంగా నియమితులైనవారు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు. మరోవైపు తగినంతమంది అధికారులు, సిబ్బంది లేక పాలనకు తీవ్ర విఘాతం కలుగుతున్నది' అని హైకోర్టు వ్యాఖ్యానించింది.

## సైబర్ సెక్యూరిటీ నిపుణులకు అమిత గిరాకీ

సైబర్ సెక్యూరిటీ ఉద్యోగాల లభ్యత బెంగళూరులో అధికంగా ఉన్నట్లు ఇండీడ్ నివేదిక పేర్కొంది. ఐటీ పరిశ్రమకు కేంద్ర స్థానమై ఐటీ ఎగుమతుల్లో అగ్రగామిగా ఉండటం, ఎన్నో ఎంఎన్‌సీ కంపెనీలు కొలువ తీరడం ఇందుకు నేపథ్యం. తర్వాత స్థానాల్లో ఢిల్లీ ఎన్‌సీఆర్, హైదరాబాద్, ముంబయి ఉన్నాయి. బెంగళూరుకు గట్టి పోటీగా ఎదుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోనూ సైబర్ సెక్యూరిటీ ఉద్యోగాలు అధికంగా లభిస్తున్నాయని తెలుస్తోంది. ఎక్కడి నుంచి అయినా పనిచేసే అవకాశం కూడా ఈ రంగ నిపుణులకు లభిస్తోంది. అవసరమైన సాంకేతిక అర్హతలతో పాటు మెరుగైన కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న వారికి సైబర్ సెక్యూరిటీ ఉద్యోగాలు అధిక ప్యాకేజీలతో లభిస్తున్నట్లు సమాచారం.

## రోడ్డెక్కిన ఎలక్ట్రిక్ ఆర్డినరీ బస్సులు

(మొదటిపేజీ తరువాయి)

187 విద్యుత్తు బస్సులు నగరంలో తిరుగుతున్నాయి. మరో 353 సమకూరనున్నాయి. విద్యుత్తు బస్సులు నడుపుతున్న మార్గాలివే.. ప్రస్తుతం ఉన్న 187 విద్యుత్తు బస్సుల్లో 77 ఏసీ, 110 నాన్ ఏసీవి ఉన్నాయి. 50 ఏసీ బస్సులను విమానాశ్రయ మార్గంలో తిప్పుతున్నారు. ఐటీ ఉద్యోగుల కోసం 10 నుంచి 15 నిమిషాలకొకటి చొప్పున బాచుపల్లి నుంచి వేవ్‌రాక్‌కు 7 ఏసీ బస్సులను ఆర్టీసీ నడుపుతోంది. కోఠికొండాపూర్ మార్గంలో 6, సికింద్రాబాద్‌పటాన్‌చెరుకు 14 ఏసీ బస్సులను నడుపుతోంది. 25 నాన్ ఏసీ బస్సుల్లో పటాన్‌చెరుసీబీఎస్ మార్గంలో 6, పటాన్‌చెరు హైటెక్‌సిటీ 5, సికింద్రాబాద్‌మణికొండ 12, మియాపూర్‌గండి మైసమ్మ మార్గంలో 2 బస్సులను నడుపుతోంది. తాజాగా రోడ్డెక్కిన 85 బస్సుల్లో 82 హెచ్‌సీయూ డిపో నుంచి.. మూడు కంటోన్మెంట్ డిపో నుంచి నడుస్తున్నాయి. ఈ రెండు డిపోల్లో ఛార్జింగ్ యూనిట్లు ఇటీవల పూర్తవడంతో ఛార్జింగ్‌కు, ప్రయాణవేళల మధ్య అనుసంధానం చేసుకుంటూ అధికారులు వేర్వేరు మార్గాలో నడుపుతున్నారు. ప్రధానంగా సికింద్రాబాద్‌పటాన్‌చెరు, సికింద్రాబాద్‌కొండాపూర్ వయా హైటెక్‌సిటీ, కోఠి పటాన్‌చెరు వయా మెహదీపట్నం, సికింద్రాబాద్‌ఘట్‌కేసర్ వయా యాప్రాల్ మార్గాల్లో వీటిని నడుపుతున్నారు.

**పొగలేని ప్రయాణం వైపుగా...**

గ్రేటర్ పరిధిలో 2800లకుపైగా ఆర్టీసీ బస్సులున్నాయి. వీటిలో సుమారు 1000 బస్సులు డొక్కువే. వీటినుంచి వచ్చే పొగతో విపరీతమైన కర్బన ఉద్గారాలు విడుదలవుతున్నాయి. దీంతో సంస్థ డొక్కు బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తెస్తోంది. 187 విద్యుత్తు బస్సులు సమకూరగా మిగిలినవి త్వరలోనే రోడ్డెక్కనున్నాయి. డీజిల్ బస్సుతో పోల్చితే విద్యుత్తు బస్సు ఏటా 70 శాతం(46 టన్నులు) కర్బన, 23 కిలోల నైట్రోజన్ ఆక్సైడ్స్ ఉద్గారాలను తగ్గిస్తుంది.

## డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరవలేనివి

**సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : భారతరత్న, మాజీ రాష్ట్ర పతి డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరవలేనివని సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. మాజీ రాష్ట్ర పతి స్వర్గీయ ఏపిజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా సూరారం కాలనీ లో గల ఆయన విగ్రహానికి కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశానికి అణు పరీక్షలో, రక్షణ శాఖలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సహకారం ఉందన్నారు. ఆయన అగ్ని , పృథ్వీ అనే పేరుతో క్షిపణుల కృషికి ఎంతో ప్రసిద్ధి చెందారన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, డీజీబుల్డ్ సంక్షేమ సంఘ సభ్యులు పెద్దలు అంజయ్య, సత్యం, యాదగిరి, నర్సింహా, అరుంధతి, ఆంజనేయులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పంచశీల పాఠశాలలో ఘనంగా ఎపిజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : ప్రముఖ విజ్ఞాన శాస్త్రవేత్త , గొప్ప నాయకుడు ఐన మాజీ రాష్ట్రపతి ఎపిజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం మూసా పేట లోని పంచశీల స్కూల్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ పాల్గొని పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎపిజే అబ్దుల్ కలాం యొక్క విశిష్టతను వివరించారు. ఎపిజే అబ్దుల్ కలాం జయంతిని ప్రతి సంవత్సరం ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఎపిజే అబ్దుల్ కలాం చేసిన సేవలను కృషిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ యూత్ నూతన అధ్యక్షుడిగా పేరాల గోపి ఎన్నిక



ప్రజాస్ఫూర్తి, నాగారం: నాగారం మండలంలోని ఈటూరూ గ్రామ పంచాయితీలోని ప్రతిభ యూత్ అసోసియేషన్ జనరల్ బాడి సమావేశం మంగళవారం గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశంలో యూత్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడి గా పేరాల గోపి ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షులు గా బోడ కళ్యాణ్,ప్రధాన కార్యదర్శి గా వంగూరి అవిలమల్లు,కోశాధికారిగా వంగూరి మహేష్,సాంస్కృతిక కార్యదర్శి గా పేరాల దయానంద్,క్రీడల కార్యదర్శిగా బోడ జగదీష్ గా.మొత్తం 8 మందితో నూతన కార్యవర్గం ఎన్నిక అయింది.ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులుగా ఎన్నికైన పేరాల గోపి మాట్లాడుతూ గ్రామం లోని ప్రభుత్వ విద్యా బలోపేతం కొరకు, శాస్త్రీయ విద్య కోసం కృషి చేస్తాం అని అన్నారు,గ్రామంలో ఉన్న అంటరాని తనాన్ని అసమానతలను రూపు మపటం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం అని అన్నారు.అంబేద్కర్,భగత్ సింగ్ లాంటి ఎందరో మహనీయుల, పోరాట వీరుల ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు.నూతన కమిటి గ్రామాల్లో సామాజిక అంశాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# శివారు మున్సిపాలిటీలను అభివృద్ధి పరిచేలా కృషి చేస్తా

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : రానున్న రోజుల్లో శివారు మున్సిపాలిటీలను మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి పరిచేలా కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సుమారు రూ.2. 26 కోట్ల నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్లు, వీధి దీపాలు, ఓపెన్ జిమ్ వంటి పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అపర్ణ పామ్ మెడోస్, మొదటి వార్డు ప్లాట్ నెంబర్ 90 వద్ద 98 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు, 10 లక్షల రూపాయలతో ఒకటవ వార్డులో ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటు, 70 లక్షల రూపాయలతో నూజివీడు మరియు ఐదవ వార్డులో ఏర్పాటు చేయనున్న వీధి దీపాలు, దాదాపు 25 లక్షల రూపాయలతో ఏడవ వార్డులో చేపట్టనున్న సిసి రోడ్డు పనులు, ఎనిమిదవ వార్డులో 28 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు సమీపంలో 49 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. . గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామన్నారు ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్లు శంభీ పూర్ కృష్ణ, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, చింతల రవీందర్ యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీహరి, డిఈ నరేష్, ఇంచార్జి ఏఈ ప్రవీణ్, సీనియర్ నాయకులు ప్రవీణ్, సుంకరి, కిట్టు, సన్న రాజు, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, కాలనీ వాసులు మహేష్, సుభాని, శ్రీరామ్ కుమార్, రాజేశ్వర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుంకర కిట్టు, రామభద్ర రాజు, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, యోగేష్ పటేల్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజ్ రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఆర్డీవో కార్యాలయం ముట్టడి





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రయివేటు డిగ్రీ & పీజీ కళాశాలల యాజమాన్య సంఘం (టీపీడీపిఎంఏ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చౌటుప్పల్ టీపీడీపిఎంఏ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డిఓ కార్యాలయం ముట్టడించారు. ముందు జాతీయ రహదారి వెంట ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీడీపిఎంఏ మహాత్మాగాంధీ యూనివర్సిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత 3సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా టోకెన్స్ వచ్చినవి రూ.2.60కోట్లు, పెండింగ్ లో ఉన్నవి రూ.70లక్షలు రావాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.4300కోట్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ ని పెండింగ్ పెడితే అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను ఖచ్చితంగా విడుదల చేసి ప్రయివేట్ కళాశాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారం చేపట్టి 10నెలలు అవుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని నెలలుగా టీపీడీపిఎంఏ రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి, మంత్రుల చుట్టు అనేక సార్లు తిరిగినా కూడా ఫలితం లేకపోవడంతో దసరా సెలవుల అనంతరం నిరవధిక బంద్ కు పిలుపునిచ్చామన్నారు. అందులో భాగంగానే ర్యాలీ నిర్వహించి, ఆర్డీవో కార్యాలయం ముట్టడించామన్నారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ ముట్టడికి బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, బాలరాజు, SFI, AISF జిల్లా నాయకులు పల్లె శివ, కొండూరు వెంకటేష్, తీగుళ్ల శ్రీను, అరవిందో జూనియర్, ప్రతిభ, జేబీఎం ఓకేషనల్ కళాశాలల ప్రిన్సిపాల్స్ చిలువేరు దుర్గయ్య, చిలువేరు శ్రీను, జంగయ్యలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, నలంద, మాతృశ్రీ డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్స్ సుభాష్ రెడ్డి, వల్లమల రాజశేఖర్, సిహెచ్ శ్రీనివాస్, కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆంజనేయులు, విష్ణు కుమార్, మహేందర్ రెడ్డి, కళాశాలల యాజమాన్య సభ్యులు వాలుగొండ శ్రీనివాస్, కట్టెల లింగస్వామి, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని, గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: బూర్గంపాడు మండలం,తాళ్ల గోమ్మూరు గ్రామంలో మంగళవారం రూ.12 లక్షల ఐటీసీ నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని , 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ , డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా లో ఘనంగా దుర్గామాత నిమజ్జనం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : దసరా నవ రాత్రుల సందర్భంగా కాప్రా బంజారా గిరిజన బస్తి విఠల్ నాయక్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మందముల పరమేశ్వర్ రెడ్డి, కందికంటి అశోక్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్థిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతారాం రెడ్డి, సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నాగశేషు, ప్రసాద్, పూర్ణ యాదవ్, అజీజ్, శ్రీకాంత్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రాకేష్ యాదవ్, వినోద్, నాగరాజు, వల్లపు శ్రీకాంత్ యాదవ్, సతీష్ యాదవ్, సత్యనారాయణ, శ్రీహరి, లింగం, కిషోర్, అవినాష్, సుధాకర్ యాదవ్, సతీష్, సంతోష్, సంతోష్ చారీ, శివ, అరుణ్, సుంకు శేఖర్ రెడ్డి, మంద మురళి కృష్ణ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి , జిత్తు రెడ్డి, నరేష్, ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో శ్రావణి హాస్పిటల్ ప్రారంభం




హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన శ్రావణి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను 2వ బ్రాంచి ని కూకట్ పల్లిలో కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బొల్లినేని భాస్కర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ అనగాని మంజుల, జీఎస్టి కమిషనర్ శ్రీలీల కూకట్పల్లి సిఐ వెంకటేశ్వరరావు ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో శ్రావణి హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం హాస్పిటల్ సీఈవో డాక్టర్ శ్రావణి చెట్టుపల్లి, ఆసుపత్రి ప్రెసిడెంట్ డాక్టర్ నవీన్ చెట్టుపల్లి, ఎండి డాక్టర్ హరీష్ తరిగొప్పుల మాట్లాడుతూ అనస్థీషియాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ, ఆంకాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, పీడియాట్రిక్స్, క్రిటికల్ కేర్, సహా అనేక రకాల వైద్య సేవలను 24 గంటలు, క్రిటికల్ కేర్ వంటి సదుపాయాలు అందుబాటులో అతి తక్కువ ధరలకు అందిస్తున్నామని వారు పేర్కొన్నారు.

**ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కు దసరా పండుగ శుభాకాంక్షలు**

యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : దసరా పర్వదినం సందర్భంగా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియ జేశారు.

# పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది మానసిక ఒత్తిడికి గురికావద్దు

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది చిన్న చిన్న కారణాలు,సమస్యలతో మానసిక ఒత్తిడికి గురికావద్దని,తమకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు.ఇటీవల జిల్లాలో జరిగిన సంఘటనలు తనను ఎంతో బాధ పెట్టాయని,క్షణికావేశానికి లోనయ్యి తమ కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా ప్రాణాలు తీసుకోవడం చాలా బాధాకరమని అన్నారు.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు.తమకు కేటాయించిన విధులను నిజాయితీతో సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ,బందోబస్తులు,వరదల సమయంలో విధులు,,మావోయిస్టుల కార్యకలాపాలను అరికట్టడం,గంజాయి అక్రమ రవాణాను నివారించడం లాంటి విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా పోలీసులకు మంచి పేరు ఉందని గుర్తుచేశారు.దురలవాట్లకు దూరంగా ఉంటూ,మంచి నడవడికతో ప్రజలకు సేవలు అందిస్తూ బాధ్యతగల పోలీస్ అధికారిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.అనంతరం కాన్ఫరెన్స్ ద్వారా కొంతమంది తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి తెలుపుకున్నారు.వాటి పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు.



# సభ్యత్వ నమోదులో మునుగోడును.. ముందు స్థానంలో నిలపాలి:

**- జి ఉమారాణి**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: బిజెపి సభ్యత్వ నమోదులో తెలంగాణ రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలపాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి జి ఉమాదేవి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి 36, 37పోలింగ్ బూతులలో బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ప్రాథమిక సభ్యత్వాలను బుధవారం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమారాణి హాజరయ్యారు. ఇంటింటికి తిరిగి బిజెపి సభ్యత్వ నమోదును చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునుగోడు నియోజకవర్గం సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో ఉందన్నారు. మరిన్ని సభ్యత్వాలు చేయించి రాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గం పేరు ముందువరుసలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ ర్రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, ఊడుగు వెంకటేశం గౌడ్, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, కడారి ఐలయ్య, ఎర్ర గణేష్, పర్నె శేఖర్ రెడ్డి, బుడ్డ సురేష్, నల్ల శివప్రసాద్, ఇటికల దామోదర్ రెడ్డి, బాతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

**స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే**



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ కాలనీకి చెందిన బొజ్జ సురేష్ కూతురు బొజ్జ తులసి భవాని ఉస్మానియా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు రూ.29,000ల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాసు , కుంటి కృష్ణ , అల్లాడి కృష్ణ యాదవ్ ,వీర స్వామి ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి ) : శేరిలింగం పల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎమ్మెల్యే గాంధీ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడాజ్యోతి

# క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం

*** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : విద్యార్థులు , యువత దృష్టిని క్రీడల వైపు మళ్లించి క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం అని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ మంగళవారం జిల్లాకు చేరుకుంది. ఈ క్రీడాజ్యోతి ర్యాలీకి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ,కొత్తగూడెం చలమల శ్రీనివాసరావు మెమోరియల్ పార్కు వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం జండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు , యువత దృష్టి క్రీడలపై తీసుకువెళ్లి క్రీడా తెలంగాణ గా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ లక్ష్యం అన్నారు. జిల్లాలో క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న ఇండోర్ స్టేడియం పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీ కి సంబంధించి అనువైన స్థలాన్ని సూచిస్తే క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో క్రీడా మైదానం రూపొందించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సీఎం కప్ ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తారన్నారు. ఈ సీఎం కప్ అనంతరం సుమారు 500 మంది క్రీడాకారులు బయటకు వస్తారని, వారందరికీ అకాడమీలో శిక్షణ ఇచ్చి రాబోయే కాలంలో ఒలంపిక్స్ క్రీడలలో పథకాలు సాధించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన రాష్ట్రానికి, మన జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు.జిల్లాలో ఏ మూల చూసిన మంచి అథ్లెటిక్స్ ఉన్నారు ఒకవైపు ఇల్లందు , భద్రాచలం పవర్ లిఫ్టింగ్ కు హబ్ లా ఉన్నాయన్నారు. మన జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో కూడా మంచి రోడ్లు ఉన్నాయని జిల్లాలోని విద్యార్థులు , యువత సైక్లింగ్ పై కూడా దృష్టి సారించాలన్నారు. అదే విధంగా ఫుట్బాల్, వాలీబాల్, హాకీ తదితర క్రీడల్లో ఇంకా ఎక్కువ ప్రావీణ్యం సంపాదించాలన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచనలతో రాష్ట్రాన్ని క్రీడా తెలంగాణగా మార్చేందుకు యువతను క్రీడ రంగం వైపు మళ్లించేందుకు, పాఠశాలలో వ్యాయామ విద్యను ఒక ప్రణాళిక బద్ధంగా తీసుకువెళ్తూ గ్రామీణ క్రీడలను వెలికి తీసే విధంగా ఈ సీఎం కప్ ను రూపొందించడం జరిగిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంటేనే క్రీడాకారుల జిల్లా అని, దేశంలో అత్యధికంగా క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి ఉన్నారు అని తెలిపారు. జిల్లాను క్రీడారంగంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత ఒక క్రీడా ఉపాధ్యాయుడిగా తన మీద ఉందని తెలిపారు. ఈ ర్యాలీలో డి.ఎస్.పి రెహమాన్, క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల క్రీడాకారులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు

## ఉచిత టీకా పంపిణీ





ప్రజాస్ఫూర్తి, నాగారం: నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో పశువులలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ , ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా మొత్తం 109 తెల్లా పశువులకు , 68 నల్ల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాధాన్యతను వివరించారు. గాలికుంటు వ్యాధి పికరోనా వీరిడే ఫ్యామిలీ కి చెందిన ఓ ఎ, సీ, ఎస్ఎటి 1, ఎస్ఎటి 2, ఎఎస్ఐఎ వైరస్ స్ట్రైన్స్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. ముఖ్యంగా గాలి కుంటు వ్యాధి అనేది గిట్టలు ఉన్న జంతువులలో వస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల కలుషితం చేసిన మేత, త్రాగునీరు ద్వారా , గాలి ద్వారా ఇతర పశువులకు సంక్రమిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్రమైన జ్వరం,నోటిలో పుండ్లు , గిట్టల మధ్యన పుండ్లు కావడం, పశువులు కుంటడం ,పశువు మేత మేయకపోవడం పశువు నోటి నుండి చొంగ కారడం , పశువు బరువు తగ్గడం పాడి పశువులలో పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గడం, చూడి పశువుల ఈసుకుపోవడం, పశువులు ఎదకు రాకపోవడం, సంవత్సరంలోపు వయసు ఉన్న పశువులలో మరణాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధి సోకిన పశువులు చికిత్స చేసిన తర్వాత 10 నుండి 15 రోజులకు వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుంది. పశువైద్య , పశు సంవర్ధక శాఖ ద్వారా అందించే ఇండియన్ ఇమ్యూనాలాజికల్ వారి రక్ష ట్రైవాలేంట్ ఎఫ్ఎండి వ్యాక్సిన్ ను ప్రతి ఆరు నెలలకు ఒకసారి 4 నెలల పై బడిన ప్రతి పశువుకు వ్యాక్సినేషన్ చేయించుకోవాలి.ప్రతి నాలుగు నెలల వయసు దాటిన తెల్ల మెట, నల్ల పశువులకు ఈ వ్యాధి రాకుండ నివారణ టీకాలు వేయించుకోవాలని జిల్లా అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య , పశుసంవర్ధక శాఖ జిల్లా సహాయ సంచాలకులు బి వెంకన్న , తుంగతుర్తి సహాయ సంచాలకులు డాక్టర్ బి రవి ప్రసాద్, మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి అరవ పెల్లి పశువైద్యాధికారి డాక్టర్ అర్జున్ పసునూరు జేవివో వై నాగరాజు పనిగిరి ఎల్ ఎస్ ఏ టీ మురళి గోపాల మిత్ర లింగమల్లు రైతులు మెట్టు సోమయ్య , గంట హరీష్, చలమకంటి యాదగిరి, నక్క సోమ నరసయ్య , ఆకుల సాయిలు, ఆకుల నాగయ్య, సటు నాగయ్య, వెంపటి రామచంద్రు, గంట రాములు, కమలమ్మ, భద్రయ్య , బత్తుల భద్రయ్య , కత్తుల మహేష్, తదితర రైతులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో మరో డయాలసిస్ కేంద్రం

**నేడు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రితో పాటు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సిద్ధమైంది. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న పది మిషన్లు అందుబాటులో ఉండగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో రోగులు అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లందు, భద్రాచలం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళుతూ ఆర్ధికంగా ఇబ్బందులు గురి అవుతుండటంతో పాటు ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. రోగుల ఇబ్బందులకు గురి అవుతుండటంతో ఛలించిన స్థానిక కూనంనేని సాంబశివరావు ప్రభుత్వంపై బత్తిడి తెచ్చి పాల్వంచకు డియాలసిస్ కేంద్రాన్ని సాధించి పెట్టారు. రూ.40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని బుధవారం కూనంనేని ప్రారంభించనున్నారు. నియోజకవర్గంలో రెండు డయాలసిస్ కేంద్రాలు అందుబాటులోకి రావడంతో రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రాలీ ఇక్కడ.. ఇంజన్ ఎక్కడ..?

*** ఫిర్జాదిగూడ కార్పొరేషన్ లో మాయమవుతున్న విలువైన వస్తువులు**

ప్రజాస్ఫూర్తి, మేడిపల్లి : ఈ కార్పొరేషన్ లో వింత పరిస్థితి నెలకొంది. విలువైన వస్తువులు మాయమవుతున్నాయి. మావైతే కావులే మాకెందుకు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు ఇక్కడి అధికార గణం. ఫలితంగా ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో విలువైన ప్రజాస్తులు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయి. ఈ మధ్యకాలంలో ట్రాక్టర్ ఇంజన్లు కనిపించకపోవడం ఇక్కడ చర్చనీయంగా మారింది. ట్రాలీలయితే దర్శనమిస్తున్నాయి కానీ ఇంజన్లు ఎక్కడున్నాయో ఎవరికి తెలియని పరిస్థితి. చివరికి మున్సిపల్ కమిషనర్ కూడా ఆచూకీ తెలియకపోవడం మరి విచిత్రం. ఇక్కడ ట్రాక్టర్ల ఇంజన్లే మాయమయ్యాయో ఇంకేమైనా కూడా కనిపించకుండా పోయాయో తెలియడం లేదు. ఉన్నతాధికారులు ఈ అంశంపై దృష్టి పెడితే ఇంకా చాలానే వెలుగు చూడొచ్చు అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ట్రాక్టర్ల ఇంజన్ మాయమైన విషయమై కార్పొరేషన్ కమిషనర్ ను ప్రజాస్ఫూర్తి వివరణ కోరగా ఆరా తీస్తున్నామంటూ తీరికగా చెప్పారు. ఇంజన్ పాడైపోవడంతో రిపేర్ కి ఇచ్చారని డబ్బులు చెల్లించి తీసుకురావాలని సిబ్బందికి సూచించినట్లు ఆయన తెలిపారు.





# మీ పిల్లల ఆరోగ్యం మీ చేతుల్లోనే

మీ పిల్లలు గంటల తరబడి టీవీ చూస్తున్నారా? స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్ స్క్రీన్లకు అతుక్కుపోయి ఎక్కువ సమయం గేమ్స్ ఆడుతున్నారా? తస్మాత్ జాగ్రత్త. ఏడాది పిల్లల నుంచి ఐదేళ్ల చిన్నారుల



విషయంలో నిర్లక్ష్యం పనికి రాదు. అన్నం తినకుండా మారం చేస్తున్నారని వారిని బుజ్జగించేందుకు టీవీ, స్మార్ట్ ఫోన స్క్రీన్లపై వీడియోలు చూపించడం కామన్ అయిపోయింది. ఇంట్లో పిల్లలకు.. ఫోన్ స్క్రీన్ ను చూపిస్తే తప్ప తినే పరిస్థితి లేదు. లేదంటే ఏడుస్తారని, తప్పని పరిస్థితుల్లో ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ఏదోలా బుజ్జగించేందుకు ఈ విధంగా చేస్తున్నారు.

**అసలు సమస్య ఇక్కడే :**

నిజానికి ఇలా చేస్తూ పోతే పిల్లల ఆరోగ్యానికి ఎంత ముప్పు వాటిల్లుతుందో తల్లిదండ్రులు గ్రహించలేక పోతున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. టీవీ, మొబైల్, కంప్యూటర్ స్క్రీన్లను గంటల తరబడి చూస్తే.. అది పిల్లల ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపిస్తుంది అనేదానిపై యూనైటెడ్ నేషన్స్ ఏజెన్సీ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ఐదేళ్ల లోపు పిల్లలను రోజులో గంట కంటే ఎక్కువగా టీవీని చూడనియ్యొద్దు. వీడియోలు, కంప్యూటర్ గేమ్స్ కు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. ఏడాది కంటే తక్కువ వయస్సు శిశువులను ఎలక్ట్రానిక్ స్క్రీన్లను ఎట్టి పరిస్థితుల్లో దగ్గరగా ఉంచకూడదు. వీటి వల్ల రేడియేషన్ ప్రభావం శిశువులపై తీవ్రంగా ఉంటుందని హెచ్చరిస్తోంది. ఐదేళ్ల లోపు పిల్లలను ఫిజికల్ గా యాక్టివ్ గా ఉండేలా వారితో ఆటలు ఆడించాలి.

**అధిక బరువుతో అనారోగ్యం :**

పిల్లలకు ఎలక్ట్రానిక్ స్క్రీన్లకు అలవాటు చేస్తూ పోతే అతిగా బరువు పెరిగిపోవడం, స్థూలకాయత్వం వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా స్థూలకాయంతో బాధపడే వారి సంఖ్య భారీగా పెరిగిపోయినట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అధిక బరువు ఉన్నవారిలో ఎక్కువగా అకాల మరణాల నుంచి గుండెజబ్బులు, డయాబెటీస్, హైపర్ టెన్షన్, కొన్ని రకాల క్యాన్సర్లు పుట్టుకొచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. అకాల మరణాలను అడ్డుకోవాలంటే.. చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ముగ్గురిలో ఒకరు స్థూలకాయులే :**

ఇప్పటి రోజుల్లో ముగ్గురిలో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని, నలుగురిలో ఒకరు వ్యాయామం తగినంత చేయడం లేదని ఆమె చెప్పారు. ఐదేళ్ల లోపు వయస్సు ఉన్న చిన్నారుల్లో ప్రపంచవ్యాప్తంగా 4 కోట్ల మంది చిన్నారులు అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. వీరిలో 50 శాతం మంది చిన్నారులు ఆఫ్రికాకు చెందినవారు ఉండగా.. మిగతా వారంతా ఆగ్నేయ ఆసియా ప్రాంతంలోవారే ఎక్కువగా ఉన్నట్టు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అధిక బరువు కలిగిన పిల్లలు 5.9 శాతంగా ఉన్నట్టు బుల్ వెల్లడించారు.

**కనీసం 3 గంటలు వ్యాయామం :**

పిల్లలకు సమయానికి కంటి నిండా నిద్రపోయేలా వాతావారణాన్ని కల్పించాలి. జీవితాంతం అదే అలవాట్లను అలవరుచుకునేలా చూడాలి. తద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే స్థూలకాయం, ఇతర వ్యాధుల నుంచి బయటపడవచ్చు. గంటల కొద్ది ఎలక్ట్రానిక్ డివైజ్ స్క్రీన్లను చూడటం వల్ల చిన్నారులపై ఎంత ప్రభావం చూపిస్తుందో నిపుణులు కొన్ని సూచనలు చేశారు. ఏడాది నుంచి నాలుగేళ్ల వయస్సు ఉన్న పిల్లలు రోజులో కనీసం మూడు గంటల పాటు వివిధ ఫిజికల్ యాక్టివిటీస్ చేయించాలని సూచించారు. ఏడాదిలోపు శిశువులతో నేలపై ఆడే ఆటలు ఆడించాలి.


**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :**

- రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయించాలి
- తక్కువ దూరం ప్రయాణాలకు నడక ఉత్తమం
- సైక్లింగ్ అలవాటు చేయాలి
- టీవీ, కంప్యూటర్ గేమ్స్ కు తక్కువ టైం ఇవ్వాలి
- అవసరమైతే తప్ప మొబైల్ ఇవ్వకండి
- ఇంటి పనుల్లో భాగస్వామ్యం కల్పించాలి



# ఇవి లివర్‌కు ఆల్కహాల్ కంటే డేంజర్!

మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం మనం ఎన్నో జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా మంచి ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం ఎంత ముఖ్యమో మన ఆరోగ్యానికి మంచిది కాని ఆహారాన్ని తినకుండా దూరం పెట్టడం కూడా అంతే ముఖ్యం. అంటే మన ఆహార అలవాట్లపైనే మన ఆరోగ్యం ఆధార పడి ఉంటుంది. మన ఆరోగ్యాన్ని పాడు చేసే అలవాట్లలో ఆల్కహాల్ తీసుకోవడం ఒకటి. అయితే మద్యం సేవించడం మాత్రమే కాదు అంతకంటే డేంజరస్ ఆహార అలవాట్లు కూడా ఉన్నాయి. మన ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఆహారాలను తీసుకుంటే మన లివర్ త్వరగా పాడైపోతుంది. ఇంతకీ ఆల్కహాల్ కన్నా ప్రమాదకరమైన ఆ ఆహారాలు ఏమిటి అనేది తెలుసుకుందాం.



**తెలియకుండానే తినేస్తున్నాం..**

ఆల్కహాల్ ఎక్కువగా తీసుకుంటే కాలేయం దెబ్బతింటుంది అనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. అయితే ఆల్కహాల్ తీసుకున్న దానికంటే కూడా కాలేయానికి చేటు చేసే ఆహారాలు చాలా ఉన్నాయి. మనకు తెలియకుండానే ఆ ఆహారాలను మనం తింటూ ఉంటాం. ఇక అటువంటి ఆహారాల్లో ఫ్రెంచ్ ఫ్రైస్ ఒకటి. బంగాళదుంపలను పొడవుగా కట్ చేసి వాటిని మరిగించిన నూనెలో ఫ్రై చేసే ఫ్రెంచ్ ఫ్రైస్ తో ఆరోగ్యానికి చాలా అనర్థం జరుగుతుంది.

**ఎలా పడితే అలా వద్దు..**

మనలో చాలా మంది మాంసాన్ని తింటారు. కానీ దాన్ని మామూలు కూరలో వండుకుంటే పర్వాలేదు. కానీ ఫ్రైడ్ చికెన్ లాంటి ప్రయోగాలు చేసి తింటే మన ఆరోగ్యం పాడైపోతుంది. ముఖ్యంగా దీని ప్రభావం లివర్ పైనే పడుతుంది. ఫ్రైడ్ చికెన్ కూడా విపరీతమైన నూనెలోనే వేయిస్తారు. అతిగా నూనెలో ఫ్రై చేయడం వల్ల ఇది కాలేయం పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఇక మన ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేవాటిలో రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసం కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి.

**అధిక కొవ్వుతో ఎఫెక్ట్...**

రెడ్ మీట్ , ప్రాసెస్ చేసిన మాంసాన్ని ఎక్కువగా తినడం వల్ల కూడా అందులో అధిక మొత్తంలో ఉండే కొవ్వు కాలేయాన్ని దెబ్బతీస్తుంది. ఇది మాత్రమే కాదు ఫాస్ట్ ఫుడ్ లోను, నిల్వ చేసిన సూప్ లు, ప్రాసెస్ చేసిన మాంసం వంటి వాటిలోనూ సోడియం ఎక్కువగా ఉంటుంది. వీటి వల్ల కాలేయానికి ముప్పు వాటిల్లుతుంది.

**మితంగా తీసుకోవడమే ఉత్తమం...**

మనలో చాలా మంది స్వీట్లు ఎడాపెడా తినేస్తుంటారు. ఇక కూల్ డ్రింక్స్ అంటే అందరికీ ఇష్టమే. వీటి వల్ల ఫ్యాటీ లివర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ప్యాక్ చేసిన స్నాక్స్, ప్రాసెస్ చేసిన ఆహారం ఏదైనా సరే కాలేయానికి హాని చేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. వాటిని తినకుండా ఉండడానికే చూడాలి. ఒక వేళ తిన్నా ఎంత మితంగా తీసుకుంటే అంత మంచిది. ఈ ఆహారాలన్నీ మన లివర్ కు ఆల్కహాల్ కంటే డేంజర్.. వీటిని ఎక్కువగా తిని అనవసరమైన అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు.

# ఇలా చేసి ఒత్తిడికి చెక్ పెట్టేయండి

ఈ కాలంలో స్కూల్ పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు ప్రతి ఒక్కరికి ఒత్తిడి కామన్ అయిపోయింది. చదువులు, ఉద్యోగాలు, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ఇలా పలు కారణాలతో తమలో తామే కుమిలిపోతున్నారు. కొంత మంది ఇంటి బడ్జెట్, పనులు, పిల్లలు, బంధువుల కారణంగానూ తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. సామాన్యుల దగ్గరి నుంచి విద్యార్థులు, మేధావులు, అధికారులు, కార్పొరేట్ దిగ్గజాల వరకూ అంతా మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారు. దీంతో ఆందోళన, కుంగుబాటు, గుండెజబ్బులు, స్ట్రోక్ వంటి మానసిక, శారీరక సమస్యలెన్నో చుట్టుముడుతున్నాయి. మనిషిని మానసికంగా కృంగదీసే ఈ ఒత్తిడిని తగ్గించుకొని, సంతోషంగా ఎలా ఉండాలో ప్రతి ఒక్కరూ తెలుసుకోండి.

**తరచూ వ్యాయామం..**

ఒత్తిడి స్థాయిలను తగ్గించే ఉత్తమ మార్గాల్లో వ్యాయామం ఒకటని నిపుణులు చెబుతున్నారు. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది, ఈ హార్మోన్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. వ్యాయామం ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. రోజూ వ్యాయామం చేస్తే.. శరీరం, మనస్సు విశ్రాంతి స్థితికి వెళ్తాయి.

**ప్రశాంతమైన నిద్ర..**

ఒత్తిడిని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. నిద్ర సరిగ్గా లేకపోతే.. మనకు చిరాకు, అలసట, ఆందోళనగా అనిపిస్తుంది. నిద్ర లేకపోవడం వల్ల కార్టిసాల్ స్థాయిలు కూడా పెరుగుతాయి. ఇది ఒత్తిడిని పెంచుతుంది. నిద్ర లేమికి దారి తీస్తుంది. నిద్ర చాలా ముఖ్యం, అందులోనూ రాత్రి నిద్ర మరింత ముఖ్యం. ప్రతి రోజు తప్పకుండా రాత్రి పూట కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**శ్వాస వ్యాయామాలతో మేలు..**

ఒత్తిడిగా ఫీల్ అయినప్పుడు శ్వాస వ్యాయామాలు ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. డైలీ శ్వాస వ్యాయామాలు ప్రాక్టీస్ చేస్తే ప్రశాంతంగా ఉండవచ్చుట. మీ శ్వాసపై దృష్టి పెడుతూ.. డీప్ బ్రీత్ ఎక్స్‌ర్‌సైజ్‌లు ప్రాక్టీస్ చేస్తే.. మీ మనస్సుకు విశ్రాంతి లభిస్తుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. రోజుకు కనీసం పది నిమిషాలు డీప్ బ్రీత్ ఎక్స్‌ర్‌సైజ్‌లు ప్రాక్టీస్ చేస్తే.. ఒత్తిడి తగ్గుతుంది.

**పోషకాహారమూ ముఖ్యమే...**

మన శరీరం సక్రమంగా పని చేయడానికి సమతుల్య, పోషకాహారం చాలా ముఖ్యం. ఒత్తిడిని కంట్రోల్‌లో ఉంచడానికి.. పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్ వంటి వివిధ రకాల సంపూర్ణ ఆహారాలను తీసుకుంటే మంచిది. ప్రాసెస్ చేసిన ఫుడ్స్, చక్కెర, కూల్ డ్రింక్స్ వంటి ఆహారాలకు దూరంగా ఉండాలి.

**ఇష్టమైనవారితో మాట్లాడండి..**

ఒత్తిడిని తగ్గించడానికి.. పక్క వాళ్ల సహకారం కూడా ఎంతో బాగా పని చేస్తుంది. భావోద్వేగ మద్దతును అందించడానికి, ఒంటరితనం దూరం చేయడానికి.. స్నేహితులు, ఇష్టమైన వారితో ఎక్కువ సమయం గడపండి. మన మనసులో ఉన్న ప్రతి విషయం ఇష్టమైన వారితో చెప్పుకుంటే కాస్త భారం దిగిపోతుంది. అంతే కాకుండా అవతల వ్యక్తి మాటలు మనకు ఒత్తిడిని తగ్గిస్తాయి.



# ఆరంభ లాభాలు ఆవిరి..

## నష్టాల్లో ముగిసిన సూచీలు




**ముంబయి:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు సూచీలను పడేశాయి. మరోవైపు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ఆయిల్ రిఫైనింగ్, పెయింట్స్ స్టాక్స్ మాత్రం రాణించడం గమనార్హం.

సెన్సెక్స్ ఉదయం 82,101.86 పాయింట్ల (క్రితం ముగింపు 81,973.05) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,300.44 వద్ద గరిష్ఠాన్ని తాకింది. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. చివరికి 152.93 పాయింట్లతో 81,820.12 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 70.60 పాయింట్ల నష్టంతో 25,057.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.04గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడగా.. బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73.35 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2669 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# జియో భారత్ నుంచి మరో రెండు ఫీచర్ ఫోన్లు




**న్యూఢిల్లీ:** దిల్లీలో నిర్వహించిన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ 2024 ఈవెంట్‌లో రిలయన్స్ జియో రెండు ఫీచర్ ఫోన్లను లాంచ్ చేసింది. గతేడాదిలో వీ2 పేరిట తీసుకొచ్చిన ఫోన్‌కు మంచి ఆదరణ వచ్చిన నేపథ్యంలో ఇదే సిరీస్‌లో మరో రెండు మొబైల్స్ తీసుకొచ్చింది. జియో భారత్ వీ3, వీ4 పేరిట వీటిని పరిచయం చేసింది. 4జీ నెట్‌వర్క్‌కు సపోర్ట్ చేసేలా ఈ మొబైల్స్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు జియో తెలిపింది.

ఈ రెండు మొబైల్స్ ధర రూ.1,099 నుంచి ప్రారంభమవుతుందని కంపెనీ తెలిపింది. అమెజాన్, జియో మార్ట్‌తో పాలు ఇతర ఆఫ్‌లైన్ స్టోర్‌లలో కొనుగోలు చేయొచ్చని పేర్కొంది. ఈ ఫీచర్ ఫోన్ కొన్న వాళ్లకి జియో రూ.123 రీఛార్జి ప్లాన్ ఉచితంగా ఇస్తోంది. అంతే ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌తో నెలపాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 14జీబీ డేటా అదనంగా పొందొచ్చు. రెండు మొబైల్స్ 1,000 బ్యాటరీతో వస్తున్నాయి. 128జీబీ స్టోరేజీ సామర్థ్యం కలిగి ఉంటాయి. 23 భాషలకు సపోర్ట్ చేసేలా వీటిని తీసుకొచ్చారు. జియో టీవీ, జియో సినిమా, జియో పే వంటి ప్రీ- ఇన్‌స్టాల్డ్ యాప్స్‌తో ఈ ఫోన్ వస్తోంది. జియో తక్కువ ధరలో అందించే జియో భారత్ ప్రత్యేక ప్రీపెయిడ్ ప్లాన్లతో దీన్ని రీఛార్జి చేసుకోవచ్చు.

# భారత విమానయాన విస్తరణకి రూ.14.11 లక్షల కోట్లు ఖర్చు



**న్యూఢిల్లీ:** దేశంలో ప్రయాణీకుల రద్దీ నేపథ్యంలో కొత్త ఎయిర్‌క్రాఫ్ట్ ఆర్డర్ల కొనుగోలు కోసం, విమానాశ్రయ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి భారత్ 2030 నాటికి సుమారు 170 బిలియన్ డాలర్లు(రూ.14.11 లక్షల కోట్లు) ఖర్చు చేయాల్సి ఉంటుందని గ్లోబల్ రేటింగ్స్ తెలిపింది.

ఇప్పటికే దేశంలోని విమానయాన సంస్థలు..ఎయిర్‌బస్, బోయింగ్ కంపెనీలకు రికార్డు స్థాయిలో ఆర్డర్స్ ఇచ్చాయి. భారతీయ వియానయాన సంస్థలు కొనుగోలు చేయనున్న 1,700 ఎయిర్‌క్రాఫ్ట్‌ల ఆర్డర్ల కోసం, కొత్త విమానాశ్రయాలను నిర్మించడానికి, ఉన్న విమానాశ్రయాలను విస్తరించడానికి ఈ నిధులు అవసరమవుతాయని నివేదిక పేర్కొంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్లలో భారత్ ఒకటి. దేశీయ ప్రయాణీకుల రద్దీ 30 కోట్లకు చేరుతుందని, అంతర్జాతీయ ట్రాఫిక్ కూడా రెట్టింపు అవుతుందని ఏవియేషన్ రీసెర్చ్ గ్రూప్ అంచనా. సింగపూర్, దుబాయ్, దోహాలకు ధీటుగా గ్లోబల్ ఏవియేషన్ హబ్‌లను నిర్మించే ప్రయత్నంలో 2030 నాటికి భారత్‌లో విమానాశ్రయాల సంఖ్యను రెట్టింపు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# త్వరలోనే ఎగిరే ట్యాక్సీలు..

## 1.50 గంటల ప్రయాణం 5 నిమిషాల్లోనే!



**న్యూఢిల్లీ:** ట్రాఫిక్ రద్దీ, వాతావరణ కాలుష్యం లేకుండా తక్కువ ఎత్తులో పర్యావరణహిత ప్రయాణ సేవలు అందించేందుకు బెంగళూరు కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సిద్ధమైంది.

త్వరలోనే నగరంలో ఎగిరే ట్యాక్సీలు తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. దీని కోసం సార్లా ఏవియేషన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని కంపెనీ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. విమానాశ్రయం, ఎలక్ట్రానిక్ సిటీ.. ఇలా ఎక్కువ ట్రాఫిక్ ఉన్న ప్రదేశాల్లో ఎలాంటి అంతరాయం లేకుండా తక్కువ సమయంలో గమ్యాన్ని చేరేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని పేర్కొంది.

'ప్రస్తుతం ఇందిరానగర్ నుంచి విమానాశ్రయానికి చేరాలంటే గంటా 50 నిమిషాలు పడుతోంది. అదే ఎగిరే ట్యాక్సీలతో అయితే కేవలం 5 నిమిషాలు చాలు" అని సార్లా ఏవియేషన్ సీఈఓ అడ్రియన్ ష్మిత్ అన్నారు. ఇదో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. అయితే ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ఇంకా ప్రారంభ దశలోనే ఉందని ఆయన తెలిపారు. ఈ సేవలు అందుబాటులోకి వచ్చేందుకు 2- 3 సంవత్సరాలు పడుతుందన్నారు.

ఈ ఎగిరే ట్యాక్సీలు సాధారణ హెలికాప్టర్ల కంటే వేగంగా ప్రయాణించడమే కాకుండా వాతావరణానికి ఎలాంటి హాని కలిగించవు. కర్బన ఉద్గారాలు తగ్గించడంతో పాటు ప్రయాణ సమయాన్ని తగ్గించడమే లక్ష్యంగా వీటిని తీసుకొస్తున్నారు. తీవ్రమైన రద్దీతో ఇబ్బంది ఎదుర్కొంటున్న బెంగళూరు నగరవాసులకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ఇదిలా ఉండగా.. ఇప్పటికే అనేక రాష్ట్రాలు ఈ తరహా సేవలు తీసుకొచ్చేందుకు సన్నద్ధమవుతున్నాయి. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడుతూ, పర్యావరణానికి మేలు చేసేవి కావడంతో అందరూ వీటిపై మక్కువ చూపుతున్నారు.






## 'మిస్టర్ ఒలింపియా'గా నైజీరియా

# బాడీ బిల్డర్

## కండల వీరుడికి రికార్డు ప్రైజ్‌మనీ

**లాస్ వేగాస్:** కండలు తిరిగిన యోధుల పోటీల్లో నైజీరియా బాడీ బిల్డర్ శాంసన్ దౌడా అదరగొట్టాడు. తన బలీయమైన దేహపుష్ఠితో ఈ ఏడాదికిగానూ 'మిస్టర్ ఒలింపియా'గా ఎంపికయ్యాడు. లాస్ వేగాస్‌లోని రిసార్ట్స్ వరల్డ్ థియేటర్‌లో అక్టోబర్ 12న జరిగిన 60వ అంతర్జాతీయ పురుషుల బాడీ బిల్డింగ్ పోటీల్లో శాంసన్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఫైనల్ రౌండ్‌లో శాంసన్‌కు గట్టి పోటీ ఎదురైనా.. జడ్జిలు అతడి దేహ ప్రదర్శనకు జేజేలు కొడుతూ విజేతగా ప్రకటించారు. ఆ క్షణం శాంసన్ ప్రపంచాన్ని గెలిచినంతగా సంబురపడిపోయాడనుకో. అంతేకాదండోయ్.. ఈ పోటీల చరిత్రలోనే కనీవినీ ఎరుగని విధంగా రికార్డు స్థాయిలో ప్రైజ్‌మనీ అందుకున్నాడు. నైజీరియా-బ్రిటీష్ దేశాల్లో బాడీ బిల్డర్‌గా పేరొందిన శాంసన్‌కు విజేతగా నిలిచినందుకు టైటిల్‌తో పాటు బహుమతిగా రూ. 5 కోట్లు దక్కాయి. మిస్టర్ ఒలింపియా చరిత్రలో ఇంత మొత్తం అందుకున్న తొలి వ్యక్తి శాంసనే కావడం విశేషం.

### యువకుడిగా ఉన్నప్పుడే..

శాంసన్ సొంత దేశం, అతడు పుట్టింది నైజీరియాలోనే. అయితే.. యువకుడిగా ఉన్నప్పుడే అతడు లండన్‌కు వలస వెళ్లాడు. చిన్నప్పటి నుంచి అతడికి బాడీ బిల్డింగ్ అంటే పిచ్చి ఇష్టం. ఆ ఇష్టమే అతడిని దేశం గర్వించే, ప్రపంచమంతా పొగిడే బాడీ బిల్డర్‌ను చేసింది. ఈ ఏడాది మిస్టర్ ఒలింపియా టైటిల్‌తో 32 ఏండ్ల శాంసన్ పేరు ఇంగ్లండ్ మొత్తం మార్మోగిపోతోంది.

ఎందుకంటే.. 1997 తర్వాత ఆ దేశస్థుడికి బాడీ బిల్డర్ అవార్డు రావడం ఇదే మొదటిసారి. అప్పుడు డొరియన్ యేట్స్ ఈ టైటిల్ సాధించాడు. శనివారం జరిగిన మిస్టర్ ఒలింపియా పోటీల్లో గత ఏడాది రన్నరప్ హడీ చూపన్ మళ్లీ రెండో స్థానంతోనే సరి పెట్టుకున్నాడు. ఇక.. నిరుడు విజేత డెరెక్ లున్స్‌ఫోర్డ్ మూడో స్థానంలో నిలిచాడు.

## కివీస్‌తో టెస్టు సిరీస్..

# అద్భుతమైన రికార్డుకు చేరువలో విరాట్ కోహ్లీ



**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఈ ఏడాది టెస్టుల్లో ఇప్పటివరకు అర్ధశతకం నమోదు చేయలేదు. 2024లో ఆరు ఇన్నింగ్స్‌లు ఆడిన అతడు.. సౌతాఫ్రికాపై 46, ఇటీవల బంగ్లాదేశ్‌పై 47 పరుగులు చేసి తృటిలో హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నాడు. అక్టోబర్ 16 నుంచి కివీస్‌తో ప్రారంభం కానున్న మూడు టెస్టులపై దృష్టిసారించిన కోహ్లీ అద్భుతమైన రికార్డుపై కన్నేశాడు. అతడు మరో 53 పరుగులు చేస్తే సుదీర్ఘ ఫార్మాట్‌లో 9,000 వేల పరుగులు పూర్తి చేసుకుంటాడు. భారత్ తరఫున ఇప్పటివరకు ఈ ఫీట్ ముగ్గురు మాత్రమే సాధించారు. సచిన్ తెందూల్కర్ (15,921 రన్స్), రాహుల్ ద్రవిడ్ (13,265 రన్స్), సునీల్ గావస్కర్ (10,122 రన్స్) మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు. విరాట్ కోహ్లీ తిరిగి పుంజుకుంటాడని, వచ్చే సిరీస్‌ల్లో అతడు ఫామ్‌లోకి వస్తాడని కోచ్ గంభీర్ ఆశాభావం వ్యక్తంచేశాడు. కోహ్లీ పరుగుల ఆకలితోనే ఉన్నాడని.. ఆ ఆకలే అతణ్ని ప్రపంచస్థాయి ఆటగాడిగా మార్చిందని పేర్కొన్నాడు. "విరాట్‌పై నా ఆలోచనలు స్పష్టంగా ఉన్నాయి. అతనో ప్రపంచస్థాయి క్రికెటర్. సుదీర్ఘకాలంగా మంచి ప్రదర్శన చేస్తున్నాడు. అరంగేట్రంలో ఎలాంటి పరుగుల ఆకలితో కనిపించాడో ఇప్పుడూ అలాగే ఉన్నాడు. ఆ ఆకలే అతణ్ని ప్రపంచ స్థాయి ఆటగాడిగా మార్చింది. ఈ సిరీస్‌లో పరుగులు చేయాలనే తపనతోనే అతను ఉన్నాడనుకుంటున్నా. ఆ తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌పై దృష్టిపెడతాడు' అని గంభీర్ వివరించాడు. మరోవైపు.. భారత్, కివీస్ మధ్య బెంగళూరు వేదికగా జరగాల్సిన మొదటి టెస్టు మ్యాచ్‌కు వరుణుడి ముప్పు పొంచి ఉంది. మ్యాచ్ జరిగే అన్ని రోజులూ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

# బంగ్లాదేశ్ ప్రధాన కోచ్‌పై వేటు..



**ఢాకా:** ఆసియాలో మెరుగైన రికార్డు.. పాకిస్థాన్ గడ్డపై చిరస్మరణీయ విజయం.. ఇంకేముంది రెట్టించిన ఉత్సాహంతో భారత పర్యటనకు వచ్చిన బంగ్లాదేశ్‌కు గట్టి ఎదురుదెబ్బ. వరల్డ్ క్లాస్ బ్యాటింగ్, బౌలింగ్ లైనప్ కలిగిన టీమిండియా చేతిలో బంగ్లాకు ఘోర పరాభవం తప్పలేదు. రెండు టెస్టుల సిరీస్‌లో 2-0తో చిత్తుగా ఓడిన బంగ్లాదేశ్ పొట్టి సిరీస్‌లోనూ తోకముడిచింది. రెండు సిరీస్‌లు పోగొట్టుకున్న ఆ జట్టుకు మరో షాకింగ్ న్యూస్. సొంతగడ్డపై త్వరలోనే దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఉండనగా ప్రధాన కోచ్ చందికా హథురుసింఘేపై వేటు పడింది. అతడిని సస్పెండ్ చేస్తూ ఆ దేశ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అసలు ఏం జరిగిందంటే..?

భారత పర్యటనలో టెస్టు, టీ20 సిరీస్‌లలో వైట్ వాష్ కారణంగానే బంగ్లాదేశ్ బోర్డు హెడ్‌కోచ్ చందికా హథురుసింఘేపై వేటు వేయలేదు. గత కొంత కాలంగా బంగ్లాదేశ్ సంచలన విజయాలకు కారణమై అతడిపై సస్పెన్షన్‌కు ఇంకో కారణం ఉంది. నిరుడు భారత్ ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్ కప్ సమయంలో చందికా హద్దు మీరాడు. ఆవేశంతో ఓ బంగ్లా క్రికెటర్‌ను కొట్టాడు. ఆ తర్వాత అతడు చెప్పాపెట్టకుండా సెలవులు తీసుకున్నాడు. కాంట్రాక్ట్ సమయంలో నిర్ణయించిన వాటికంటే ఎక్కువగా చందికా లీవ్స్ పెట్టాడు. దాంతో, ఈ విషయాన్ని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సభ్యులు సీరియస్‌గా తీసుకున్నారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా చందికాపై 48 గంటలు.. అంటే రెండు రోజులు నిషేధం విధించారు. అయితే.. ఏమైందో తెలియదు వెంటనే అతడిపై సస్పెన్షన్‌ను ఎత్తేశారు. అయితే.. బంగ్లా ఆటగాడిని కొట్టడానికి, పరిమితికి మించి సెలవులు పెట్టడానికి కారణం చెప్పాలని చందికను బీసీబీ ఆదేశించింది.

రెండు టెస్టుల సిరీస్ కోసం దక్షిణాఫ్రికా జట్టు బంగ్లాదేశ్‌కు వెళ్లనుంది. ఇరుజట్ల మధ్య అక్టోబర్ 21న ఢాకాలో తొలి టెస్టు, అక్టోబర్ 29న ఛత్రోగ్రామ్‌లో రెండో టెస్టు జరుగనున్నాయి. టీమిండియా జోరు ముందు నిలవలేక సిరీస్ కోల్పోయిన బంగ్లాదేశ్ స్వదేశంలో విజయంతో ఊరట చెందాలని భావిస్తోంది.

# భారత్‌తో మూడు టెస్టుల సిరీస్..

## న్యూజిలాండ్‌కు భారీ షాక్



**న్యూఢిల్లీ:** ఇటీవల శ్రీలంక పర్యటనలో టెస్టు సిరీస్ కోల్పోయి పరాభవాన్ని మూటగట్టుకున్న కివీస్.. భారత్‌తో మూడు టెస్టుల సిరీస్‌కు సిద్ధమైంది. ఈ సిరీస్‌లో భారత్‌కు గట్టి పోటీ ఇవ్వాలనుకుంటున్న న్యూజిలాండ్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. భారత్‌తో మూడు టెస్టుల సిరీస్ ముంగిట ఆ జట్టుకు భారీ షాక్ తగిలింది. ఇప్పటికే స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ గాయం కారణంగా మొదటి టెస్టు ఆడటం లేదు. తాజాగా పేసర్ బెన్ సియర్స్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. మెకాలి గాయం కారణంగా అతడు సిరీస్‌కు దూరమవుతున్నట్లు న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. సియర్స్ స్థానంలో జాకబ్ డఫీని జట్టులోకి తీసుకున్నారు. అక్టోబర్ 16న బెంగళూరు వేదికగా తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభంకానుంది. అయితే, ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. శ్రీలంకతో టెస్టు సిరీస్ సమయంలోనే బెన్ సియర్స్ మోకాలి నొప్పితో బాధపడ్డాడు. భారత్‌తో సిరీస్ నాటికి కోలుకుంటాడని భావించి అతడిని ఎంపిక చేశారు. గత వారం న్యూజిలాండ్ టీమ్ భారత్‌కు రాగా.. సియర్స్ స్వదేశంలోనే ఉండిపోయాడు. స్కానింగ్‌లో గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తేలడంతో వైద్యులు అతడికి విశ్రాంతి ఇవ్వాలని సూచించారు. దీంతో సియర్స్‌ని పక్కనపెట్టి జాకబ్ డఫీని తీసుకున్నారు. 30 ఏళ్ల జాకబ్ ఇప్పటివరకు 6 వన్డేలు, 14 టీ20లు ఆడాడు.


### భారత్‌తో మూడు టెస్టుల సిరీస్‌కు కివీస్ జట్టు:

టామ్ లాథమ్ (కెప్టెన్), టామ్ బ్లండెల్ (వికెట్ కీపర్), మైఖేల్ బ్రాస్‌వెల్ (తొలి టెస్టుకు మాత్రమే), మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, విల్ ఓ రూర్క్, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ శాంట్నర్, జాకబ్ డఫీ, ఇష్ సోధి (రెండు, మూడు టెస్టులకు మాత్రమే), టిమ్ సౌథీ, కేన్ విలియమ్సన్, విల్ యంగ్.

# డిజాస్టర్ మూవీకి ఇంత బిల్డప్ అవసరమా?



తంగలాన్ భారీ అంచనాల మధ్య వచ్చింది. పా రంజిత్ డైరెక్షన్. విక్రమ్ నటన అంటూ మాములూ హైప్ కాదు.. కానీ ఈ సినిమా దారుణమైన డిజాస్టర్ గా మిగిలింది. సాధారణ జనానికి పెద్దగా ఎక్కలేదు. తెలుగులో అయితే చాలా థియేటర్లలో పది టికెట్లు కూడా తెగలేదు. ఇక ఓ వర్గం ఓ సినిమాను భుజానికెత్తుకున్నది. మేధావులంతా తెగ రివ్యూలు చేశారు. కానీ సామాన్య మాస్ జనం మెదడుకు మూవీ ఆనలేదు. అయితే ఇప్పుడు ఓటీటీలోకి రాబోతున్నది. ఇక ఈ సినిమా గురించి నిర్మాతలు పొగుడుతుండే జనం నవ్వుకుంటున్నారు. "తంగలాన్ చాలా స్పెషల్ సినిమా. దాన్ని ఏ రోజుపడితే ఆ రోజు విడుదల చేయకూడదు. అందుకే మంచి సందర్భం కోసం ఆగాం. దీపావళి కానుకగా నెట్ ఫ్లిక్స్ లో అది స్ట్రీమింగ్ అవుతుంది." ఇదీ నిర్మాత చెబుతున్న వెర్షన్. ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ ఎప్పుడూ సినిమాను దాచిపెట్టుకోవు. మరీ ముఖ్యంగా ఫ్లాప్ అయిన తంగలాన్ లాంటి సినిమాల్ని అస్సలు ఉంచుకోవు. థియేటర్లలోకి వచ్చిన నెల రోజుల్లో ఎప్పుడెప్పుడు స్ట్రీమింగ్ కు పెడదామా అని ఆలోచిస్తాయి. ఈ విషయాలు అందరికీ తెలిసినవే. కానీ తంగలాన్ మేకర్స్ మాత్రం బుకాయిస్తున్నారు. ఈ కవరింగులు, బుకాయింపుల సంగతి పక్కనపెడితే.. తంగలాన్ సినిమా ఎప్పుడు ఓటీటీలోకి వస్తుందనే అంశంపై ఆడియన్స్ కు క్లారిటీ వచ్చేసింది. నెగెటివ్ టాక్ కారణంగా థియేటర్లలో ఈ సినిమాను చాలామంది చూడలేదు. ఇంకా ఎవరికైనా ఇంట్రెస్ట్ ఉంటే దీపావళికి చూడొచ్చు.




# దుమ్ము లేపిన "మట్కా"

వరుణ్ తేజ్ "మట్కా" టీజర్‌తో సినీ ప్రపంచాన్ని ఒక్కసారిగా కుదిపేశాడు. టీజర్ విడుదలైన వెంటనే సామాజిక మాధ్యమాల్లో 10 మిలియన్‌కి పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. వరుణ్ ట్రాన్స్‌ఫార్మేషన్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మొన్నటి వరకు లవర్‌బోయ్ పాత్రలను పోషించిన వరుణ్ తేజ్, గ్యాంగ్‌స్టర్ లుక్‌లోకి మారడం అనేది మామూలు విషయం కాదు. మొదట ఇలాంటి స్టోరీ వరుణ్ చేస్తున్నాడనే వార్తలు రాగానే, అతను చేయగలడో లేదో అనే అభిప్రాయం ఉండేది. కానీ ఇప్పుడు, అతని నూతన రఫ్ అండ్ టఫ్ లుక్ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. కొత్తగా విడుదలైన పోస్టర్‌లో వరుణ్ తేజ్ స్టైల్, అటిట్యూడ్ తో ఇచ్చి పడేశాడు అనేలా సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ లుక్ మరింత హై లెవెల్‌లో కనిపిస్తోంది. చేతిలో సిగరెట్, గన్ పట్టుకొని సోఫాపై తేలికగా కూర్చొని కనిపిస్తున్న ఈ గ్యాంగ్‌స్టర్ లుక్ ఆడియెన్స్‌ని ఆకట్టుకునేలా ఉంది. గద్దలకొండ గణేష్ తప్పిస్తే ఎక్కువగా ప్రేమకథల్లో పక్కింటి అబ్బాయిలా సౌమ్యంగా కనిపించిన వరుణ్ ఈ కొత్త పాత్రలో కనిపించడం ఒక ప్రయోగమే. అతని రూపంలో మెరుగైన మేకోవర్ మాత్రమే కాకుండా, ఆ పాత్రకు తగినంత కఠినతను అతడు ప్రదర్శించడం విశేషం. ఇలాంటి ఫైరీ లుక్ ప్రేక్షకుల దృష్టిని మరింతగా ఆకర్షిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచడం ఖాయం. ఈ సినిమా దర్శకుడు కరుణ కుమార్ ఇదివరకే తనదైన మేకింగ్ స్టైల్ తో దర్శకుడిగా గుర్తింపు అందుకున్నారు. ఆయన డైరెక్ట్ చేసిన పలాస, శ్రీదేవి సోడా సెంటర్ సినిమాలు మంచి ప్రశంసలు అందుకున్నాయి. ఇక ఇప్పుడు మట్కా సినిమాను అంతకుమించి అనేలా డిఫరెంట్ గా తెరపైకి తీసుకు రాబోతున్నాడు.

# మరోసారి ప్రళయ భీకర గర్జన.. అఖండ2కు రంగం సిద్ధం

బాలయ్య, బోయపాటి కాంబోలో తెరకెక్కిన మూడు సినిమాలు సూపర్ హిట్టే. అందుకే వీరిద్దరి కాంబినేషన్ అంటే అభిమానులకు పిచ్చెక్కిపోతుంది. అయితే బ్లాక్ బాస్టర్ హిట్ అయిన అఖండకు సీక్వెల్ రాబోతున్నదని చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ వార్తలు త్వరలో నిజం కాబోతున్నాయి. అఖండ 2కు రంగం సిద్ధమైంది. 14 రీల్స్ బ్యానర్ మీద రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మాతలు. ఈ సినిమాకు 16న శ్రీకారం చుడుతున్నారు. రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. ఈ సినిమాకు అఖండ 2 అన్నదే టైటిల్, అయితే ట్యాగ్ లైన్ మాత్రం దానికి అనుబంధంగా ఫిక్స్ చేసారు. తాండవం అన్నది ట్యాగ్ లైన్. అంటే 2 అన్నది పక్కన పెడితే అఖండ తాండవం అన్నది టైటిల్ గా అనిపిస్తుంది. అఖండ సినిమాలో బాలయ్య అఘోరాగా కనిపించారు. అదే పాత్ర కొనసాగుతుంది. శివుడి తాండవం, శివ తాండవం మాదిరిగా అఖండ తాండవం అనుకోవాలి. అఖండ సినిమా ఎక్కడ ముగిసిందో, అదే పాప పెద్ద అయిన దగ్గర నుంచి రెండో భాగం మొదలు అవుతుందని తెలుస్తోంది.




# నాని సరసన బాలీవుడ్ భామ



హీరో నాని క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ఇప్పుడు నానీ పాన్ ఇండియా లెవెల్ స్టార్ అయిపోయాడు. మార్కెట్ కూడా విపరీతంగా పెరిగింది. హీరో నాని తన సినిమాల విషయంలో చాలా కేర్ తీసుకుంటారన్న విషయం తెలిసిందే. కథ ఓకె చేయడం దగ్గర నుంచి దర్శకుడిని ఎంపిక చేసుకోవడం వరకు.. చేసి వదిలేయరు. జస్ట్ ఫైనల్ చెక్ మాత్రమే తనది అనుకోరు. దసరా సినిమా తరువాత అదే బ్యానర్, అదే నిర్మాతకు ఓ సినిమా చేస్తున్నారు. ఇది తెలంగాణ బ్యాక్ డ్రాప్ రూటెడ్ స్టోరీ. ఇప్పుడు ఈ సినిమా కాస్టింగ్ పని మొదలైంది. ఈ సినిమాలో పాత్ర ప్రకారం అయితే మంచి నోటెడ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కావాలి. లేదా ఫ్రెష్ ఫేస్ కావాలి. ఇప్పుడు ఇదే పని మీద వున్నారు. బాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధాకపూర్ మెయిన్ ఛాయిస్ గా వుంది. నాని పట్టువదలని విక్రమార్కుడిలా పాన్ ఇండియా మార్కెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. కానీ హిందీ మార్కెట్ అంతసులువుగా చిక్కడం లేదు. శనివారం నాది సినిమాతో ట్రయ్ చేసారు కానీ కుదరలేదు. తమిళ, మలయాళ మార్కెట్ కొంత వరకు బెటర్. అందుకే గతంలో మృణాళ్ తో హాయ్ నాన్న చేసినట్లే శ్రద్ధ కపూర్ తో ఈ సినిమా చేస్తే ఎట్ లీస్ట్ నాన్ థియేటర్ మార్కెట్ అయినా బాగుంటుంది అనే థాట్ వుంది. కానీ అమె డేట్ లు, రెమ్యూనిరేషన్ ఇవన్నీ చూసుకోవాలి. మరి శ్రద్ధా ఒప్పుకుంటుందా? వేచి చూడాలి.

# కిరణ్ అబ్బవరం .. నీకు ఇది అవసరమా?

కిరణ్ అబ్బవరం అనగానే ఫ్యామిలీ ఓరియంటెడ్. సైలెంట్ సినిమాలే గుర్తొకొస్తాయి. కానీ ఇప్పుడో కొత్త తరహా సినిమా చేయబోతున్నాడు. అదే కేఏ తన పేరులోని పొడి అక్షరాలతో బ్యానర్. ఏమిటీ ధైర్యం అనుకుంటే ఇప్పుడు పెద్ద సినిమాలతో పోటీ పడుతూ దీపావళి బరిలోకి దిగుతున్నాడు. మిస్టీరియస్ థ్రిల్లర్ లకు అదరణ బాగానే వుంది. ఇప్పటి వరకు వదలిన 'క' కంటెంట్ కు రెస్పాన్స్ బాగుంది. సింగిల్ పాయింట్ లో తెలుగు, మలయాళ థియేటర్ హక్కులు అమ్ముడు పోయాయి. అందువల్ల దీపావళి బరిలోకి దిగేస్తున్నాడు కిరణ్ అబ్బవరం. దుల్కర్ సల్మాన్.. వెంకీ అట్లూరి సినిమా వుంది, తమిళ సినిమా అమరన్ వుంది, రోటీ కపడా రొమాన్స్ అనే చిన్న సినిమా వుంది. ఇన్ని సినిమాల మధ్య విడుదల చేయడం అంటే కాస్త సమస్యే. కంటెంట్ ఏది బాగుంటే అది చూస్తారు అని చెప్పడం వీజీనే. కానీ థియేటర్లు కావాలి కదా. క్రీమీలేయర్ థియేటర్ లు ఇటు నైజాంలో అటు ఉత్తరాంధ్రలో లక్కీ భాస్కర్ కు వెళ్లిపోతాయి. అ తరువాత అదే డిస్ట్రిబ్యూటర్ పంపిణీ చేసే అమరన్ కు కూడా ప్రయారిటీ వుంటుంది. అందువల్ల 'క' కు థియేటర్లు దొరకుతాయి కానీ కాస్త మంచివి దొరకడం కష్టం.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.